# విత్తనాలే కీలకం

- వానకాలం సాగుకు రైతులు సిద్ధం
- 70 నుంచి 85శాతం మొలకెత్తితే నాణ్యమైనవి
- విత్తనశుద్ధి తప్పనిసరి

మూసాపేట, మే 18: వానకాలం సీజన్ ఆరంభం కాబోతుంది. గురువారం కురిసిన వర్షంతో వాతావరణం కాస్త చల్లబడింది. మరోసారి భారీ వాన కురిస్తే విత్తనాలు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పొలాలను దుక్కి చేసుకుని విత్తడానికి సిద్ధం చేస్తున్నారు. మొన్నటి వరకు ఎండల నేపథ్యంలో బయటికి రాని రైతులు గాలివానలు మొదలవడంతో రైతాంగం పొలంబాట పట్టారు. పంటలు బాగా పండి దిగుబడి వస్తేనే రైతులకు లాభాలు వస్తాయి. అందుకు మూలం విత్తనం. దీనికి విత్తనాల ఎంపిక కీలకంగా మారనుంది. నాసిరకం విత్తనాలు ఎంపిక చేసుకుంటే తెగుళ్ల బెడద, పంట ఎదుగుదల లేకపోవడం, దిగుబడి రాకపోవడం వంటి సమస్యలు వస్తాయి. ఎరువులు, మందులు ఎంత వాడి నా ఖర్చు పెరుగుతుందే కానీ ఆశించినంత ఉపయోగం, దిగుబడి ఉండదు. అందుకు రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఖరీఫ్‌లో వరి, మొక్కజొన్న, నువ్వులు, మినుములు, పెసర, కంది, వేరుశనగ, చిక్కుడు, పొద్దుతిరుగుడు తదితర సంప్రదాయ పంటలు సాగుచేస్తారు. మేలు రకం విత్తనాలు ఎంపిక చేసుకోవడం.. అనుసరించాల్సిన జాగ్రత్తలు తెలుసుకుందాం.

**నాణ్యమైన విత్తన లక్షణాలు..**

విత్తనాల్లో సాధారణ, సంకరజాతి రకాలు ఉంటాయి. ఏ పంటలోనైనా ఏ వంగడానికైనా జన్యు స్వచ్ఛత, భౌతిక స్వచ్ఛత, విత్తన నాణ్యతను నిర్ణయిస్తాయి. జన్యు స్వచ్ఛత కంటికి కనబడదు. భౌతిక స్వచ్ఛతను గింజ పరిమాణం, రంగు, మెరుపు వంటి లక్షణాలను బట్టి తెలుసుకోవచ్చు. విత్తనాలతో పాటు కలిసి వచ్చే కలుపు విత్తనాలు, దుమ్ము, ధూళి కలిసి ఉంటాయి. మేలు రకం విత్తనాలు ఉంటే వరి, మొక్కజొన్న, నువ్వులు వంటి విత్తనాల్లో 80శాతం వరకు మొలకలు రావాలి. జొన్న, మినుము, పెసర, కంది విత్తనాల్లో 75శాతం, వేరుశనగ, సోయాచిక్కుడు, పొద్దుతిరుగుడులో 70శాతం వరకు మొలకలు రావాలి. లేదంటే కల్తీ ఉన్నట్లే అని నిపుణులు సూచిస్తున్నారు.

**విత్తన సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు**

విత్తనాలు కొనేముందు ప్రధానంగా అవి సాగు చేయదలిచిన ప్రాంతం, నేలలో ఈసీజన్‌కు అనుకూలమా? కాదా అనేది వ్యవసాయాధికారులను అడిగి తెలుసుకోవాలి. సూచనలు తీసుకోవాలి. విత్తనాలు వ్యవసాయ విశ్వవిద్యాలయం కానీ, వ్యవసాయ శాఖ కానీ సిఫార్సు చేసినవి అయితేనే మంచిది. ప్రైవేటు కంపెనీలు తయారు చేసిన విత్తనాలను చెక్ చేయాలి. మేలు రకం విత్తనాలకు ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ నుంచి కానీ, వ్యవసాయ పరిశోధన కేంద్రాల నుంచి కానీ, వ్యవసాయ శాఖ వారిచే గుర్తింపు పొందిన లైసెన్స్ గల డీలర్ల నుంచి కొనుగోలు చేయాలి. విత్తనంతో పాటు పూర్తి వివరాలతో కూడిన కంపెనీ బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేసిన ఖాళీ సంచులతో పాటు, బిల్లును దిగుబడి వచ్చే వరకు భద్రంగా దాచి ఉంచాలి. కల్తీ విత్తనాలు అని తేలితే ఈ ఆధారాలతో నష్టపరిహారం పొందడానికి వీలుఉంటుంది. హైబ్రీడ్ సాగు చేయాలనుకుంటే ఆ పంట నుంచి వచ్చిన విత్తనాలకు ఎఫ్ -2 అని ఉంటుంది. వాటిని వాడడం వలన దిగుబడి తగ్గే అవకాశం ఉంటుంది. తెగుళ్ల నివారణకు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలి.

జొన్న, వేరుశనగ విత్తనాలు

### ప్యాకింగ్ విత్తనాలే తీసుకోవాలి

రైతులు విత్తనాలను తప్పనిసరిగా లైసెన్స్ పొందిన దుకాణాల్లోనే కొనుగోలు చేయాలి. లూజు విత్తనాలు తక్కువ ధరకే వస్తాయని కొనుగోలు చేయవద్దు. ఎవరైనా లూజు విత్తనాలు విక్రయిస్తే స్థానిక వ్యవసాయాధికారికి సమాచారం ఇవ్వాలి. విత్తనాలు కొన్నచోట తప్పనిసరిగా బిల్లు తీసుకొని భద్రపరుచుకోవాలి. విత్తనాలు కల్తీ అని తెలితే వారితో నష్టపరిహారం పొందడం కోసం హక్కు, అవకాశం ఉంటుంది. విత్తనాలు విత్తే ముందు స్థానిక ఏఈవోను సంప్రదించాలి. ఆ నేలలో మీరు వేయాలనుకునే పంట అనుకూలమా? కాదా అనేది వారు సూచిస్తారు. అలాగే చిరుజల్లులు పడిన వెంటనే విత్తనాలు వేయకూడదు. పొలం సుమారుగా 9ఇంచుల వరకు తడవాలి. తగినంత తేమ ఉండాలి. లేదంటే మొలకలు ఆశించిన స్థాయిలో రావు.

– యశ్వంత్ రావు, ఏడీఏ

## లోక్ అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ

మాట్లాడుతున్నజి ల్లా ప్రధాన న్యాయమూర్తి

నారాయణపేట టౌన్, మే 18 : లోక్ అదాలత్‌తో పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా కోర్టులో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 8న జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తామని, కక్షిదారులు కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా పోలీసులు కృషి చేయాలన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్, సైబర్ క్రైమ్స్, హిట్ అండ్ రన్, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కేసులను పరిష్కరించుకోవాలన్నారు. మొత్తం 6,500 కేసులు పరిష్కరించాలని లక్ష్యంగా నిర్దేశించారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ ఉమర్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ లక్ష్మీపతిగౌడ్, నాగేశ్వరి పాల్గొన్నారు.

## పనులు నాణ్యతతో చేపట్టాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

మాట్లాడుతున్న అదనపుకలె క్టర్ మయాంక్ మిట్టల్

నారాయణపేట టౌన్, మే 18 : అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక వసతుల పనులను నాణ్యతతో చేపట్టాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పనుల్లో నిర్లక్ష్యం చేయరాదని, నెలాఖరు నాటికి అన్ని వసతులు కల్పించాలన్నారు. ప్రధాన రహదారులకు ఇరువైపులా ప్లాస్టిక్ వ్యర్థాలు ఉన్నాయని, నెలలో మూడుసార్లు ప్రధాన రహదారులను శుభ్రపరచాలన్నారు.

ఎంపీడీవోలు గ్రామాల్లో సందర్శించి పారిశుధ్య సేవలను పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి అనిత, డీఆర్డీవో రాజేశ్వరి, డీఈవో అబ్దుల్‌ఘని, పీఆర్ ఈఈ హీర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు : ఎస్పీ

నారాయణపేట, మే 18 : అంకితభావంతో విధులు నిర్వహిస్తే తగిన గుర్తింపు లభిస్తుందని ఎస్పీ యోగేష్‌గౌతమ్ అన్నారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో కృషి చేసినందుకు గానూ శనివారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో పలువురు పోలీసులను అభినందించి రివార్డులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ప్రతి పోలీసు కృషి చేయాలన్నారు. అస్సెంబీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన ప్రతి పోలీసును అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, ఎస్‌బీ సీఐ రాంలాల్, ఆర్ఐ నరసింహ, ఎస్సైలు సునీత, శివశంకర్ పాల్గొన్నారు.

రివార్డు అందజేస్తున్న ఎస్పీ యోగేష్‌గౌతమ్

## హత్యాయత్నానికిపా ల్పడినవ్య క్తులు రిమాండ్

నవాబ్‌పేట, మే 19 : మండలంలోని మరికల్‌కు చెందిన నర్సింహులుపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తులను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై అభిషేక్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మరికల్‌కు చెందిన పెద్ద ముసలి గాళ్ల నర్సింహులుపై అదే గ్రామానికి చెందిన తలారి నర్సింహులు, తలారి విష్ణు, రాంచంద్రయ్య, నవీన్ దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి 14రోజులు కస్టడీకి పంపినట్లు ఎస్సై వెల్లడించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవాబ్‌పేట, మే 18 : మండలంలోని గురుకుంట శివారులో శనివారం ద్విచక్ర వాహనం, ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో జడ్చర్ల మండలం పోలేపల్లికి చెందిన బొజ్జ శ్రీశైలం(50) మృతిచెందినట్లు ఎస్సై అభిషేక్ రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. పోలేపల్లికి చెందిన శ్రీశైలం నవాబ్‌పేట నుంచి కొల్లూరు వైపు బైక్‌పై వెళ్తున్నాడు. గురుకుంట వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని జిల్లా దవాఖానకు తరలించినట్లు వెల్లడించారు.

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.71 of 2024**

**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS Br.Mahabubnagar. ... Disputant
And
S. Keshavulu Naik and others ...Opponents

To
**NOTICE**

1. S. Keshavulu Naik S/o S. Gangya Naik, aged 48 years, Occ: Business, R/o H.No.1-56/1, Ramalayam thanda, Ayodhayanagar (V), Hanwada (M), Mahabubnagar.
2. Ramulu S/o Balakistaiah, aged 46 years, Occ: Line Men, O/o AE/OP/ Hanada T.S.S.P.D.C.L, Mahabubnagar Division, R/o H.No.3-5, Inbrahimnagar (V), Hanwada (M), Mahabubnagar (D).
4. B. Chakravarthy S/o B. Vishwanatham, aged 52 years, Occ: Pro. M/S Jyothi Iron & Hardware at Mahabubnagar town & Dist. R/o H.No.3-9-96/1, Gandinagar, Mahabubnagar town & Dist.
5. N. Venkatadri S/o N. Chinna Kistaiah, aged 43 years, Occ: Business, R/o H.No.3-113, Devunigadda (V), Hanwada (M), Mahabubnagar (D) ..Opponents

Claim for Recovery of Rs. 3,14,868/- (Rupees Three lakhs Fourteen thousand eight hundred Sixty Eight only)

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **25-05-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

**"By the order of the Arbitrator"**
Mahabubnagar

**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

### అడ్డాకులలో యువతి..

మూసాపేట(అడ్డాకుల), మే 18: ఉరి వేసుకొని యువతి మృతిచెందిన ఘటన శనివారం అడ్డాకులలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలు.. అడ్డాకులకు చెందిన చుక్కమ్మ, సులేమాన్ దంపతులు వ్యవసాయ కూలీలు. వీరికి ఇద్దరు కూతుళ్లు. పెద్ద కూతురు రాధిక(24) ఇంటర్ చదివి ఇంట్లోనే ఉంటోంది. శనివారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూసేసరికి చనిపోయి ఉండడంతో కన్నీరుమున్నీరయ్యారు. ఆమె మృతికి ప్రేమ వ్యవహారమే కారణమని అనుకుంటున్నారు.

### రైలుకింద పడి గుర్తు తెలియని వృద్ధురాలి మృతి

జడ్చర్ల టౌన్, మే 18 : మండలంలోని గొల్లపల్లి రైల్వేస్టేషన్ శివారులో గుర్తు తెలియని వృద్ధురాలు(65) రైలు కిందపడి మృతిచెందింది. మహబూబ్‌నగర్ రైల్వే ఎస్సై అక్బర్ కథనం ప్రకారం.. జడ్చర్ల మండలం గొల్లపల్లి రైల్వేస్టేషన్ శివారులో 86/12 కిలోమీటర్ రాయి వద్ద రైలుపట్టాల పక్కన గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహాన్ని శనివారం రైల్వేసిబ్బంది గుర్తించారన్నారు. కుడిచేతిపై హిందీలో పచ్చబొట్టు ఉందని, మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం మహబూబ్‌నగర్ సర్కారు దవాఖానకు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై తెలిపారు.

### దుండగులను శిక్షించాలి

ఊట్కూర్, మే 18 : ఏపీ రాష్ట్రం తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎస్ఎస్ డిగ్రీ కళాశాల వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు శంకర్, సామాజిక కార్యకర్త నారాయణ డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దుండగులను పోలీసులు గుర్తించి చట్టపరంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

### వృద్ధులకు సరుకులు పంపిణీ

జడ్చర్ల టౌన్, మే 18 : కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం జడ్చర్లలో వృద్ధులకు దుస్తులు, బియ్యంతోపాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలామణి, గోపాల్ గౌడ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

**HOUSE FOR SALE**
★Mahaboobnagar, Kamala Nehru Cly. Bayamma Thota, Indp. House 372 Yds. House No. 1-4-130/4/A9, E/F, 2000 Sft. Ph: 9949918256, 9440295825.
NT-327835

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

## వేర్వేరు చోట్ల ముగ్గురి ఆత్మహత్య

చెన్నయ్య (ఫైల్)

భూత్పూర్, మే 18: మండలంలోని రావులపల్లిలో మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. పొలం విషయమై అంగం చెన్నయ్య(53)తో కొడుకు సురేశ్ రెండుమూడు రోజులుగా గొడవపడుతున్నాడు. ఈ క్రమంలోనే శనివారం తండ్రిని దుర్భాషలాడాడు. మనస్తాపం చెందిన చెన్నయ్య పొలం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

**నిడుగుర్తిలో యువకుడు..**

ఊట్కూర్, మే 18 : ఉరేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని నిడుగుర్తిలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. నిడుగుర్తికి చెందిన ఆర్ఎంపీ చాకలి రఘువీర్, అరుణ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు మణికంఠ(26) ఓ ప్రైవేట్ దవాఖానలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. నాలుగు రోజుల కిందట హైదరాబాద్‌కు వెళ్లి శుక్రవారం రాత్రి స్వగ్రామానికి వచ్చాడు. అర్ధరాత్రి గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివా రం పశువుల కాపరులు గుర్తించి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఘటనాస్థలంలో మృతుడి బ్యాగ్‌ను పరిశీలించగా, తన చావుకు ఎవరూ కారణం కాదని రాసిన లేఖను గుర్తించారు. ఈవిషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## గ్రూప్1ప రీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మాట్లాడుతున్నకలె క్టర్ర వినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 18 : జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు 36 కేంద్రాలను ఏర్పాటు చేశామని, అందులో 15,199 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మే 22న హైదరాబాద్‌లో పోలీస్ అధికారులు, నోడల్ ఆఫీసర్లకు బయోమెట్రిక్ విధానంపై శిక్షణ ఉంటుందని చెప్పారు. దివ్యాంగులు, అంధ అభ్యర్థులకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని సూచించారు. వీసీలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్పీ రాములు, డీఆర్‌వో రవికుమార్ పాల్గొన్నారు.

## వాసవీక న్యకాపరమేశ్వరికిపూ జలు

కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

జడ్చర్ల టౌన్, మే 18 : జడ్చర్లలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆవోపా ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రీసత్యసాయి భక్తబృందం ఆధ్వర్యంలో సంగీత కీర్తనలు, సుప్రభాతం, క్షీరాభిషేకం, కుంకుమార్చన , వాసవీ పారాయణం, డోలారోహణ కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో నిర్వాహకులు మురళీకృష్ణ, శివకుమార్, ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రయ్య పాల్గొన్నారు.

**ధన్వాడలో..**

ధన్వాడ, మే 18 : మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు ఉమేశ్‌కుమార్, మండలాధ్యక్షుడు బాలయ్య, రమేశ్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలనుశు భ్రంగాఉ ంచుకోవాలి

కౌకుంట్ల తాసీల్దార్ కార్యాలయ ఆవరణను శుభ్రం చేస్తున్న తాసీల్దార్ ఎల్లన్న, సిబ్బంది

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మే 18: ప్రజలు ఇం టి పరిసరాలతో పాటు వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని తాసీల్దార్‌లు ఎల్లన్న, కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం తాసీల్దార్ కార్యాలయాలను సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. ప్రతినెల మూడో శనివారం ప్రజలు శ్రమదానం చేసి గ్రామాల్లో వీధులను శుభ్రపరచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా తాసీల్దార్ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

### కొత్తగంజి వాసికి డాక్టరేట్ ప్రదానం

జి.రమేశ్

పాలమూరు, మే 18 : జిల్లా కేంద్రంలోని కొత్తగంజికి చెందిన వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఎంబీఏ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఘనాతి రమేశ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పట్టా అందజేసింది. డాక్టరేట్ పట్టా 'ఏ స్టడీ ఆన్ ఇన్వెస్టర్స్ పర్సెప్షన్ అండ్ ప్రిపరేషన్స్ టూవర్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ ఫైనాన్షియల్ డెరివెటీవ్స్ ఇన్ ట్విన్‌సిటీస్ ఆఫ్ హైదరాబాద్, సికింద్రాబాద్' అనే అంశంపై రిటైర్డ్ ప్రొఫెసర్ ఆర్.నాగేశ్వర్‌రావు పర్యవేక్షణలో బిజినెస్ మేనేజ్‌మెంట్ ఉస్మానియా యూనివర్సిటీ వారి పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఈ సందర్భంగా వర్ధమాన్ కళాశాల ప్రిన్సిపాల్ జె.రవీంద్ర, యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

### పంటల అవశేషాలతో పరిశ్రమలకు మేలు

- జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్‌సుధాకర్

నారాయణపేట టౌన్, మే 18 : పంట అవశేషాలను తగులబెట్టకుండా వ్యవసాయంతోపాటు పరిశ్రమలకు ముడిసరుకుగా వినియోగించవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్‌సుధాకర్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. పంట కోత పూర్తయ్యాక అవశేషాలు తొలగించేందుకు కష్టంగా ఉండడంతోపాటు పంటవ్యర్థాలు కుళ్లేందుకు 15 నుంచి 20 రోజులు పడుతుందని, కలుపు,చీడపీడల నివారణ వేగంగా జరగడం తదితర కారణాలతో చాలామంది రైతులు పంట అవశేషాలను తగులబెడుతున్నారని తెలిపారు. తగులబెట్టడం వల్ల మిథేన్, కార్బన్‌డైఆక్సైడ్ వంటి వాయువులు వెలువడి వాతావరణంలో మార్పులు ఏర్పడతాయని, పోషకాల క్షీణత తగ్గిపోతుందని, నేలలోని పోషక లభ్యతకు అనుకూలించే కోట్ల సూక్ష్మజీవులు చనిపోయి పశుగ్రాసాలకు నష్టం ఏర్పడుతుందని, ఊపిరితిత్తుల క్యాన్సర్ కారకాలు విడుదలవుతాయని, వరి, గోధుమ, పొద్దు తిరుగుడు, మొక్కజొన్న, సజ్జ తదితర పంటల వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తి, పుట్టగొడుగుల పరిశ్రమలకు ముడిసరుకుగా వాడవచ్చన్నారు.

## అంతర్జాతీయ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ

బంగారు పతకం సాధించినసా న్వీచంద్ర

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 18 : మలేషియాలో కరాటే ఓపెన్ చాంపియన్‌షిప్‌లో మహబూబ్‌గగర్‌కు చెందిన అల్లంపల్లి సాన్వీచంద్ర ప్రతిభ కనబరిచినట్లు కరాటే చీఫ్ మాస్టర్ శ్యామూల్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన సాన్వీచంద్ర హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ పబ్లిక్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నది. ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు మలేషియాలో 20వ అంతర్జాతీయ కరాటే ఓపెన్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సాన్వీచంద్ర బ్లాక్‌బెల్ట్‌లో బంగారు పతకం గెలుపొందారు. దీంతోపాటు ఇప్పటి వరకు 9 అంతర్జాతీయ మోడల్స్ సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులను సంతోష్‌కుమార్, భరణి, పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు

- డీఏవో వెంకటేశ్

జడ్చర్ల, మే 18 : నకిలీ విత్తనాలు అమ్మితే విత్తన డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని జిల్లా వ్యవసాయశాఖాధికారి వెంకటేశ్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని రవీంద్ర, శివబాలాజీ, న్యూశ్రీదేవి, సాయిమణికంఠ, నవిత ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. విత్తనాల నిల్వ, స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలని, బిల్లులు ఖచ్చితంగా ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి గోపినాథ్ ఉన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం

మక్తల్ టౌన్, మే 18 : క్రీడలతో ఆరోగ్యంతోపాటు మానసికోల్లాసం పెంపొందుతుందని ఇన్‌చార్జి డీఎస్‌వో నర్సింహులు అన్నారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మక్తల్ మండలంలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలు రూప నేతృత్వంలో నిర్వహిస్తున్న ఉచిత ఖోఖో సమ్మర్ క్యాంప్‌ను శనివారం పరిశీలించారు. విద్యార్థులకు ఉచితంగా ఖోఖోలో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

మిడ్జిల్, మే 18 : ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని తాసీల్దార్ రాజునాయక్ అన్నారు. శనివారం మండలంలోని రాణిపేటలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ పెంచాలి

ధన్వాడ, మే 18 : బీసీ రిజర్వేషన్లను 40శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గౌని శ్రీనివాసులు శనివారం ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 40శాతానికి పెంచుతామని హామీ ఇచ్చిందని, ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చాలన్నారు.

## బెస్ట్ అవేలబుల్ స్కూల్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ అర్బన్, మే 18 : మహ